

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి నల్గొండ జిల్లా

యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, | సోమవారం అక్టోబర్ 12,2026

## ఢిల్లీ ధర్నాను విజయవంతం చేద్దాం!

**-ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**భువనగిరి అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర):**
ఓట్ చోరీ ఆరోపణలు, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న నిరసనలో భాగస్వాములవుదాం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు అందరూ డిల్లీ మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు.ప్రజాస్వామ్య పరిరక్షణే మన లక్ష్యం! అని, ఓటు హక్కుల రక్షణే మన సంకల్పం! అని అన్నారు.



## దసరా సెలవుల్లో ఇళ్ల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి.... సి.ఐ. శ్రీను నాయక్.....

**నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్10(విజన్ ఆంధ్ర);**
దసరా పండుగ సెలవుల నేపథ్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు,బంధువుల ఇళ్లకు ప్రయాణాలు చేయనున్నందున,ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్(సి ఐ) శ్రీను నాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ వ్యాప్తంగా,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు,కాలనీలు,ఒంటరిగా ఉన్న ఇళ్ల పరిసరాల్లో పోలీస్ గస్తీని మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు.రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ,బీట్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసి,అనుమానాస్పద వ్యక్తులు,కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ప్రజలు



ప్రయాణానికి వెళ్లే ముందు ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలని,విలువైన వస్తువులు,నగదు,బంగారం వంటి వాటిని ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు.అలాగే తాము ఊరికి వెళు _న్న విషయాన్ని నమ్మకమైన పొరుగువారికి,గ్రామ పెద్దలకు తెలియజేయడంతో పాటు,అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు ముందుగానే సమాచారం అందించాలని తెలిపారు.దసరా సెలవుల సమయంలో దొంగతనాలు,చైన్ స్నాచింగ్‌లు,ద్విచక్ర వాహనాల చోరీలు,ఇళ్లలోకి చొరబడి నేరాలకు పాల్పడే ప్రయత్నాలను అడ్డుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు సి.ఐ తెలిపారు.గతంలో నేరాలు నమోదైన ప్రాంతాలను గుర్తించి,ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు,పోలీస్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేసినట్లు వెల్లడించారు.ప్రజలు తమ ఇళ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలని,ఇంటి తాళాల వివరాలు, ప్రయాణ వివరాలను సామాజిక మాధ్యమాల్లో బహిరంగంగా వెల్లడించవద్దని సూచించారు.అపరిచిత వ్యక్తుల కదలికలు లేదా అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రాధాన్యత.పండుగ సెలవులను సురక్షితంగా జరుపుకోవడానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,పోలీసులకు సహకరించాలని సి.ఐ శ్రీను నాయక్ విజ్ఞప్తి చేశారు.

## శ్రీశైలం సొరంగ మార్గం పూర్తయితే నల్గొండకు తాగునీటి,సాగునీటి భద్రత:

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**కనగల్ మండలంలో 74 కోట్లతో రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో, (విజన్ ఆంధ్ర):**



2లో..

## భారత్-జపాన్ దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలోపేతం కావాలి:

**మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**హైటెక్ సిటీలో హైదరాబాద్ జపాన్ ఫెస్టివల్-2026 ప్రారంభం**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో, (విజన్ ఆంధ్ర):**



2లో..

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజనామా చేయాలి**

**ప్రజాస్వామ్య గొంతుకను నొక్కుతున్న మోడీ ప్రభుత్వం సిపిఎం**

**కోమటిరెడ్డి చంద్రారెడ్డి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు**

**బీబీనగర్ :11/అక్టోబర్ (విజన్ ఆంధ్ర)**
ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తు ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సిపిఎం జాతీయ



2లో..

# భారత్-జపాన్ దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలోపేతం కావాలి:



హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ సైబర్ గార్డెన్స్‌లో ఆదివారం హైదరాబాద్ జపాన్ ఫెస్టివల్-2026 కార్యక్రమాన్ని తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు ప్రారంభోత్సవం చేశారు. హైదరాబాద్-జపాన్‌లోని మియోషి నగరాల మధ్య సిస్టర్ సిటీ భాగస్వామ్యం ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శనలను చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జపాన్ సంస్కృతి, కళలు, సాంకేతికత, సంప్రదాయాలను ప్రతిబింబించే స్టాళ్లను సందర్శించారు. జపాన్ ప్రతినిధులతో ముచ్చటించి, ప్రదర్శనల విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ"భారతదేశం, జపాన్ దేశాల మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. హైదరాబాద్, మియోషి నగరాల మధ్య ఏర్పడిన సిస్టర్ సిటీ భాగస్వామ్యం 20 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషకరమైన విషయం. ఇలాంటి అంతర్జాతీయ సాంస్కృతిక కార్యక్రమాలు ఇరు దేశాల ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు విద్య, సాంకేతికత, పరిశ్రమలు, పర్యాటకం, సాంస్కృతిక రంగాల్లో పరస్పర సహకారానికి దోహదపడతాయి. సాంకేతిక పరిజ్ఞానం, క్రమశిక్షణ, పారిశ్రామిక అభివృద్ధిలో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది. తెలంగాణ రాష్ట్రం కూడా ఐటీ, ఫార్మా, పరిశ్రమలు, ఆవిష్కరణల రంగాల్లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతోంది. తెలంగాణ, జపాన్ మధ్య విద్యా, పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో మరిన్ని భాగస్వామ్యాలు ఏర్పడాలని ఆకాంక్షిస్తున్నాను. భిన్న సంస్కృతులు, సంప్రదాయాలు కలిగిన దేశాల మధ్య స్నేహ సంబంధాలను బలోపేతం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయి"అని అన్నారు. ఈ కార్యక్రమంలో జపాన్ కాన్సుల్ జనరల్ శ్రీ మునియో తకాహాషి, మియోషి నగర డిప్యూటీ మేయర్ శ్రీ తెరువో యమజాకి, జపాన్‌కు చెందిన ఇతర ప్రముఖ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు

## - ఎన్‌పీఎల్ సీజన్-3 క్రికెట్ పోటీలు ప్రారంభించిన సర్పంచ్ ఇందిరా నరసయ్య

మునగాల, అక్టోబర్ 11 (విజన్ ఆంధ్ర)



క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉందని సర్పంచ్ కుంచెం ఇందిరా నర్సయ్య అన్నారు. మండలంలోని నరసింహులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నరసింహులగూడెం ప్రీమియర్ లీగ్ (ఎన్‌పీఎల్) సీజన్-3 క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ ఇందిరా నరసయ్య ఆదివారం పోటీలను ప్రారంభించి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు సరైన అవకాశాలు కల్పిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూలకంటి కొండారెడ్డి, మార వెంకట్‌రెడ్డి, గణేష్, సీనియర్ క్రికెటర్ రామారావు, క్రీడాకారులు శివ, సురేష్, వీరబాబు, వెంకటేష్, జానీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

(మొదటి పేజీ తరువాయి..)

పొలిట్ బ్యూరో సభ్యులు కేంద్ర కమిటీ సభ్యులు ఆల్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి బేబీ, ప్రజలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం బీబీనగర్ మండల కమిటీ తీవ్రంగా ఖండించింది సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం రోజున సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి చౌరస్తా సెంటర్లో ఢిల్లీలో సిపిఎం జాతీయ నాయకులు ప్రజలు అరెస్టులను నిరసిస్తూ నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలో ప్రజలు నిరసనలకు దిగితే వారి ఆందోళనలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం అణిచివేతకు పాల్పడడం దుర్మార్గమని మండిపడ్డారు ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణాధారమని ప్రజలు తమ పాలకులను ఎన్నుకునే అత్యంత కీలకమైన రాజ్యాంగ హక్కు అని అన్నారు ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉన్నది అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా అనర్హులకు అవకాశం కల్పించకుండా పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాల్సిన అవసరం ఉంది ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ద్వారా పెద్ద సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉన్నది ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రజాస్వామ్య హక్కులను విఘాతం కలిగించే చర్యలు చేపట్టడం సరైనది కాదని అన్నారు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను రాజీనామాచేయాలి ఎస్ఐ ఆర్ ప్రక్రియను నిలిపివేసి ఓటర్ల జాబితా నుంచి తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బందారు శ్రావణ్ కుమార్, పట్టణ కార్యదర్శి బందారు శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాసు, నాయకులు పంజాల జంగయ్య, ఓవల్ దాస్ కొండల్, పాశం బాలయ్య, లోకదాస్ పవన్, నోముల ఎల్లారెడ్డి, చెట్లబోయిన కనకయ్య, తోకల రఘుపతి, ఆకునూరి రాజమౌళి, పాండు, నరసింహ కోటేష్ బాలస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం సొరంగ మార్గం పూర్తయితే నల్గొండకు తాగునీటి,సాగునీటి భద్రత:

(మొదటి పేజీ తరువాయి..)

శ్రీశైలం సొరంగ మార్గం పూర్తయితే నల్లగొండ జిల్లా ప్రజలకు తాగునీటి సమస్య నుండి ఉపశమనం లభించడంతో పాటు,రైతులకు సాగునీటి భద్రత చేకూరుతుందని,అలాగే ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా,కనగల్ మండలం లో సుమారు 74 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కనగల్ మండలం,షేరి లింగోటం వద్ద మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, 2028 జూన్ నాటికి శ్రీశైలం సొరంగ మార్గాన్ని పూర్తి చేసి, రైతులకు రెండు పంటలకు సాగునీరు,ప్రజలకు తాగునీరు అందించడమే తన జీవిత లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పనులను ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి ప్రారంభించామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో పనులు కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు సుమారు 800 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పనులు పూర్తయితే నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని,దేవరకొండ, మునుగోడు ప్రాంతాలకు సాగునీటితో పాటు,నల్లగొండ నియోజకవర్గంలో సుమారు 2.30 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుందని మంత్రి తెలిపారు. గంధమల్ల, బస్వాపురం ప్రాజెక్టుల పనులను కూడా వేగవంతం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోందని, తెలంగాణలో రహదారులను దేశానికే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. హైదరాబాద్-విజయవాడ రహదారి అభివృద్ధికి రూ.12 వేల కోట్ల రూపాయలుమంజూరు చేయించడం జరిగిందని, జాతీయ రహదారులపై గుర్తించిన 17 బ్లాక్ స్పాట్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని,వచ్చే సంక్రాంతి నాటికి పనులు పూర్తి చేస్తామని చెప్పారు. యాదాద్రి-భువనగిరి రహదారి పనులను నవంబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్,ఆర్డీవో వై.అశోక్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి

## -- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మునగాల, అక్టోబర్ 11 (విజన్ ఆంధ్ర):



అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం మునగాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, విద్యారంగ సమస్యలపై పట్టభద్రులు తమ గళం వినిపించాలంటే ఓటరుగా నమోదు కావాలని సూచించారు. నాయకులు గ్రామాలు, వార్డుల వారీగా పర్యటించి అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ సాధించేలా పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కండిబండ సత్యనారాయణ, తోగర్ సీతారాములు, కోదాటి ప్రదీప్, మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, నాయకులు ఎల్చ్ రామయ్య, గడ్డం లింగయ్య, రమేష్ బాబు, లక్ష్మీ నారాయణ, రాయి రవి, నాగబాబు తదితరులు పాల్గొన్నారు..

# స్నేక్ క్యాచర్ గా సేవలందిస్తున్న ఆమేర్ సేవలను ప్రభుత్వం గుర్తించాలి

**-కొడారి వెంకటేష్**

**భువనగిరి అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర):** భువనగిరి జిల్లా కేంద్రంలోని అర్బన్ కాలనీకి చెందిన మహ్మద్ ఆమేర్, పాములను పట్టడంలో తన ప్రత్యేక ప్రతిభను చాటుతున్నారు. పాముల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రజలను కాపాడుతూ పలువురి మన్ననలు పొందుతున్నాడు. ఆమేర్ సేవలను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. ఆదివారం కొడారి వెంకటేష్, ఆమెర్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. మహ్మద్ ఆమేర్ గత ఆరు సంవత్సరాలుగా కనిపించిన ప్రతీ పామును పట్టుకొని, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి అందిస్తూ, ప్రజలను పాముల బారినుండి కాపాడుతూ, పాముల వల్ల ప్రమాదాలు జరగకుండా తన సేవలను అందిస్తున్న ఆమేర్ ను సామాజిక కార్యకర్త కొడారి



వెంకటేష్ అభినందించారు. భువనగిరి పటణం మరియు పరిసర గ్రామాల్లో పాము కనిపిస్తే చాలు ఫోన్ చేయగానే ఐదు నిమిషాల్లో పాము ఉన్న ప్రదేశానికి చేరుకొని సునాయాసంగా పామును బంధించి, ప్లాస్టిక్ బాటిల్ లో వేసుకొని వెళుతుంటాడు. చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయిన ఆమేర్ కు అమ్మ, ఒక సోదరుడు ఉన్నాడు. ఆమేర్ స్వతహాగా ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తూనే, ఎవరైనా పాములను పట్టాలని ఫోన్ చేయగానే అక్కడికి వెళ్లి పాములను పడుతుంటాడు. పాములను చూస్తే ప్రతి ఒక్కరూ భయపడతారు. కానీ పాములను పట్టడంలో శిక్షణ పొందిన ఆమేర్ మాత్రం పాములతో ఆడుకుంటాడు, పామంటే భయపడే ప్రతి ఒక్కరికీ భయపడకండి నేను ఉన్నాను అంటూ భరోసా కల్పిస్తూ, ఆమేర్ చేస్తున్న ఉచిత సేవలను ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మీడియా ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎవరికైనా పాము కనిపిస్తే ఆమేర్ ఫోన్ నెంబర్ 9347639951 కు ఫోన్ చేసి ఆమేర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొడారి వెంకటేష్ కోరారు.

# కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ లోకి వేణు

**భువనగిరి అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర):**



కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి ధోనగిరి వేణు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరడం చేరినారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# 31వ వార్డులో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**భువనగిరి అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్ అన్నారు. భువనగిరి పట్టణంలోని 31వ వార్డు బంజారాహిల్స్‌లో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్ పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి



ఆరాధనకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహిళలు మన సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ వేడుకల్లో బానోత్ జ్యోతి, ధనమ్మ, బానోత్ సరోజ, మంత్రి ఉమ, రాచ స్వప్న, ముక్కెర్ల అనితతో పాటు 31వ వార్డుకు చెందిన పలువురు మహిళలు పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో వేడుకలను సందడిగా నిర్వహించారు. మహిళలందరూ కలిసికట్టుగా పాల్గొనడంతో వార్డులో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని మహిళలు అన్నారు.

# స్వర్ణగిరిలో ఘనంగా శరన్నవరాత్రోత్సవాలు

**భువనగిరి అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర):** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా



ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం వంటి వైదిక క్రతువులను జరిపి, పుట్టమన్నును సేకరించి, అందులో భూదేవిని ఆవాహనం చేసి అర్చించారు. అనంతరం మృత్సంగ్రహణం చేసి అంకురార్పణ గావించారు, దేశంలో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని అర్చకులు ప్రార్థించారు.

# వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**భువనగిరి అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర):** భువనగిరి పట్టణం లోని మీనా నగర్లో వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 28 వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత గౌడ్ మరియు వీరశివాజీ యూత్ అధ్యక్షులు సూదగాని రాజు ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి తంగేళ్లపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్



శ్రీమతి పోతంశెట్టి మంజుల, కౌన్సిలర్లు బర్రె పూజిత , కుక్కదూవు పద్మ, బుర్హానుద్దీన్, చల్లగురుగుల కృష్ణవేణి, నాయిని అరుణ, వివిధ పార్టీల నాయకులు తంగేళ్లపల్లి రవికుమార్, మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కుక్కదూవు సోమయ్య, పట్టణ బీజేపీ అధ్యక్షులు రత్నపురం బలరాం, మాదాసు గోవర్ధన్, ఉత్సవాల కోశాధికారి పోత్నక్ సన్నీ, వీర శివాజీ యూత్ సభ్యులు పచ్చిమట్ల రాజు, బండారు రఘు, రంగ రంజిత్, కరిపే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అహల్యమ్మ దశదిన కర్మ లో సీపీఐ నేతలు

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 11విజన్ ఆంధ్ర:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో దేశీడి అహల్యమ్మ దశదిన కర్మ కు సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ మాజీ



ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు లతో కలిసి అహల్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, సీపీఐ మండల నాయకులు సుర్వి నరసింహ, సర్పంచ్ ముత్యాల అంజయ్య, పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, ఈద మల్లయ్య, పల్లె గోపాల్ రెడ్డి, పల్లె రాములు, పబ్బు మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మమ్మదుకోండి

**భువనగిరి అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర):** ప్రజల బాంధవుడు, పేదల పెన్నిధి ,ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తమను ఆదుకోవాలని , తొలి దశ ఉద్యమకారుడు బింగి స్వామి అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా అరుంధతి బంధు సేవ మండలి మరియు ఎంఆర్పిఎస్ తొలిదశ ఉద్యమకారుడు సంగి స్వామి మాదిగ బొమ్మలరామారం మండలం, మర్యాల గ్రామ నివాసి, తన ఇల్లు గత కొన్ని రోజుల క్రితం కరెంటు షాక్ తో ప్రమాదవశాత్తు తో వారి ఇల్లు, ఇంట్లో ఉన్న దాదాపు రెండు లక్షల రూపాయలు కాలిపోయిన సందర్భంగా వారిని



వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపిన అరుంధతి బంధు సేవ మండలి,ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఫోరం సభ్యులు చిలుక మారి గణేష్ మాదిగ, మరియు కొండాపురం శ్రీనివాస్ మాదిగ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించి వారికి ఆ దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని మరియు ప్రభుత్వ పరంగా రావలసిన బెనిఫిట్స్ ప్రభుత్వం కల్పించాలని, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్ కి విజ్ఞప్తి చేశారు. ఈ రాష్ట్రంలో పేదల పార్టీ అయినా కాంగ్రెస్ ప్రజా పరిపాలన సాగిస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకొని ఆ కుటుంబాన్ని రోడ్డున పడకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.

# అమ్మవారి ప్రతిష్టాపన

**భువనగిరి అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర):**
సావర్కర్ దుర్గామాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ చౌరస్తా సవర్కర్ దుర్గామాత నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో ఉదయం 11 గంటల 30 నిమిషాలకు వేద వేద బ్రాహ్మణులు అష్టదిక్పాలకులకు నవగ్రహ మండపర ఆరాధన అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా ప్రతిష్టించడం జరిగింది అని,సావర్కా దుర్గామాత ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం మరియు బెండ శ్రీకాంత్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి హైదరాబాద్ చౌరస్తా దుర్గామాత ఉత్సవ



సమితి ఆధ్వర్యంలో అమ్మవారి నవరాత్రులు ఎంతో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో భువనగిరి పట్టణ ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని 20 సంవత్సరాల నుండి అమ్మవారికి హోమాలు, కుంకుమార్చనలు, గోపూజలు, అన్నదానాలు, బతుకమ్మ సంబరాలు ఎంతో అత్యంత వైభవంగా ఈ యొక్క సవర్ణ దుర్గామాత వద్ద నిర్వహించడం జరుగుతుంది అని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, స్థానిక కౌన్సిలర్ బెంద లాలాజు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ ,పట్టణ అధ్యక్షులు బిజెపి రత్నాపురం బలరాం ,కాలేరు లక్ష్మణరావు , వీర పాక నరసింహ, కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ ,ఉత్సవ సమితి సభ్యులు భరద్వాజ్ ,శ్రీనాథ్, రత్నాపురం వివేక్, కళ్యాణ్ ,మణికంఠ, నీలకంఠ ,భార్గవ్, రాజ్, సందీప్, రాకేష్ ,శీలం శంకర్ ,గౌతమ్, దీపక్, సాయి ,అఖిల్ ,ఆచి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవి శరన్నవరాత్రోత్సవాలు..

**శ్రీ మాత యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారి ప్రతిష్టాపన..**

**బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు..**

**నూతనకల్, అక్టోబర్ 11 (విజన్ ఆంధ్ర)**



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారలను బాజా భజంత్రీల నడుమ ఉయ్యాలలు ఊగుతూ, కోలాటాలు భజనలు చేస్తూ, ఊరేగింపుగా అమ్మవారలను మండపాల వద్దకు తీసుకువచ్చి వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టింప చేశారు.మొదటిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ప్రత్యేకించి మండల కేంద్రంలో శ్రీమాతా యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి మండపం వద్ద విగ్నేశ్వర పూజ, స్వస్తివాచనం,పంచగవ్య ప్రాసనం, అఖండ దీపారాధన, అంకురారోపణ, మండపారాధన, కలశ స్థాపన, శ్రీదేవి పూజ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలలో ఇమ్మారెడ్డి దామోదర్ రెడ్డి స్వప్న, ఇమ్మారెడ్డి బిక్షం రెడ్డి అలివేల,దయాకర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. పూజానంతరం భక్తులకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదములను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్డుపల్లి ఉదయ్,గడ్డం మహేష్, కిరణ్ ,ఏనుగుతల లింగన్న, మనోజ్, ప్రవీణ్, శ్యామ్, రవి, శ్రీను, అనిల్, ప్రసాద్, విజయ్, సందీప్, మహేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల క్రమశిక్షణకు సరైన మార్గం

**-భువనగిరి టౌన్ SI లక్ష్మి నరసింహ**

**భువనగిరి అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర):**
మార్షల్ ఆర్ట్స్ అనేది విద్యార్థులకు క్రమశిక్షణ ఏకాగ్రతకు సరైన మార్గమని భువనగిరి పట్టణ ఎస్సై లక్ష్మీ నరసింహ తెలియజేశారు. భువనగిరి శ్రీవాణీ విద్యాలయం ఆవరణలో టైగర్ కుంగ్ ఫూ కరాటే అకాడమీ జిల్లా స్థాయి బెల్ట్ టెస్ట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎగ్జామినర్ గా రాష్ట్ర కార్య దర్శి మాస్టర్ .శ్రీనివాస్ గారు విచ్చేసి పర్యవేక్షించారు.ఈ పోటీలకు జిల్లాలోని వివిధ మండలాల నుండి 120 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరైనారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి పట్టణ ఎస్ ఐ లక్ష్మీ నరసింహాగారు, మున్సిపల్ కౌన్సిలర్ లు నాకేటి నాగేష్, జెర్రిపోతుల స్వర్ణలత, సి ఐ టి యు జిల్లా కార్య దర్శి కల్లూరి మల్లేశం, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్య దర్శి లావుడ్య రాజులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో అన్ని వయస్సుల వారికి ఆరోగ్యం మరియూ శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఏకాగ్రత, సమయ పాలన అన్నీ కూడా ఈ యొక్క మార్షల్ ఆర్ట్స్ ద్వారా నే సాధ్యమవుతాయి. ముఖ్యంగా బాలికలు, మహిళలు, తప్పని సరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. ఇందులో విద్యార్థులు చేసిన సాహస కృత్యాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం చీఫ్ ఇన్స్ట్రక్టర్ మాస్టర్ ఎర్ర మహేశ్, ఎరుకల రాజు శేఖర్, దొడ్డి శ్రీను , జటంగి సందీప్, సిలోజు శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నూతన న్యాయవాదులకు 'క్రాస్ కోడ్' పుస్తకం ఎంతో ఉపయోగకరం

**చండూర్‌లో 'క్రాస్ కోడ్: ది మోడరన్ ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్' పుస్తక ఆవిష్కరణ-**

**హైకోర్టు అడ్వకేట్ ఆకుల వెంకట్ రామ్ పటేల్**

**చండూర్ (విజన్ ఆంధ్ర):**
నూతన న్యాయవాదులకు న్యాయవృత్తిలో రాణించేందుకు 'క్రాస్ కోడ్:ది మోడరన్ ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్' పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హైకోర్టు న్యాయవాది ఆకుల వెంకట్ రామ్ పటేల్ అన్నారు.
ఆదివారం చండూర్ మండల కేంద్రంలో రచయిత బొమ్మరగోని కిరణ్ రచించిన ఈ పుస్తకాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఆకుల వెంకట్ రామ్ పటేల్ మాట్లాడుతూ, క్రాస్ ఎగ్జామినేషన్‌కు సంబంధించిన అంశాలను తెలుసుకోవడంలో ఈ పుస్తకం నూతన న్యాయవాదులకు ఎంతో దోహదపడుతుందని అన్నారు.న్యాయవృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఇలాంటి పుస్తకాలు విలువైన మార్గదర్శకాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.
చిన్న వయసులోనే రచయిత బొమ్మరగోని కిరణ్ న్యాయరంగానికి ఉపయోగపడే పుస్తకాన్ని రచించడం అభినందనీయమని అన్నారు.



జర్నలిజంలో గోల్డ్ మెడలిస్ట్‌గా గుర్తింపు పొందడంతో పాటు, పత్రికల్లో నిరంతరం వ్యాసాలు రాస్తూ,పుస్తక రచనలోనూ ముందుకు సాగడం గొప్ప విషయమని కొనియాడారు. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మరిన్ని మంచి పుస్తకాలను రచించి తన ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు నిశాంత్, గద్వాల్ గోవింద్,సీనియర్ పాత్రికేయులు కంచర్ల అంజయ్య, జెర్రిపోతుల ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**బీబీనగర్ :11/అక్టోబర్ (విజన్ ఆంధ్ర)**



పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సుమారు 60 నుంచి 70 ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తి ఎరుపు రంగు చొక్కా, నల్లని నిక్కరు ధరించి ఉన్నాడు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో బైక్ పార్కింగ్‌లో పనిచేస్తున్న వ్యక్తి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలిసినవారు బీబీనగర్ పోలీసులను సంప్రదించాలని సీఐ కోరారు.

## రైతు నేస్తం ప్రత్యక్ష ప్రసారం

**నాంపల్లి, అక్టోబర్,11(విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని నాంపల్లి, టిపి గౌరారం రైతు వేదికలో నేడు ఉదయం 10 గంటలకు రైతు నేస్తం కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి బండారు శివ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో రైతులతో మాట్లాడుతారని తెలిపారు. ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న రబీ సీజన్ కు పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణ, అనువైన పంటల ఎంపిక, సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

# బాలాత్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**-యాదాద్రి రామలింగేశ్వరాలయంలో శరన్నవరాత్రి వేడుకలకు శ్రీకారం**

**యాదగిరిగుట్ట,అక్టోబర్ 11(విజన్ఆంధ్ర)** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలిరోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 11 గంటల నుంచి విఘ్నేశ్వర పూజ,స్వస్తివాచనం,పంచగవ్య ప్రాశనం,అఖండ దీపారాధన,అంకురారోపణ, మండపారాధన,కలశ స్థాపన,శ్రీదేవి పూజ



నిర్వహించారు. అనంతరం బాలాత్రిపుర సుందరీదేవి అలంకారంలో అమ్మవారిని పూజించి,మూలమంత్ర జపం, సప్తశతీ,లలితా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో



ఆలయ అధికారులు, అర్చకులు, పలువురు భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం 6.30 గంటల నుంచి నవావరణ పూజ, చతుష్షష్ట్యుపచార యుక్త స ప ా ( స నా వ ా ం ్ ఛ న , నీరాజనం,మంత్రపుష్పం,తీర్థప్రసాద వినియోగం, దేవీ త్రికాల పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి.

# క్రీడాస్ఫూర్తితోనే ఐక్యత.. గెలుపోటములు సమానమే: టీపీసీసీ డెలిగేట్ లక్ష్మినారాయణ రెడ్డి

**నడిగూడెం, అక్టోబర్ 11 (విజన్ఆంధ్ర):** క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ నిజమైన క్రీడాస్ఫూర్తిని చాటాలని టీపీసీసీ డెలిగేట్ సభ్యులు లక్ష్మినారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏఎన్ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన 'ఉత్తమ్-పద్మావతి ప్రీమియర్ లీగ్' జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ రెడ్డి మాట్లాడుతూ... క్రీడలు యువతలో శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా ఐక్యతను, పరస్పర స్నేహభావాలను బలపరుస్తాయని పేర్కొన్నారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలను ఇలాంటి గ్రామీణ ప్రాంతంలో విజయవంతంగా నిర్వహించడం ఎంతో



అభినందనీయమని కొనియాడారు. మ్యాచ్‌లను ఎలాంటి పక్షపాతం లేకుండా, పూర్తి నిష్పక్షపాతంగా నిర్వహించాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిక్షపతి, స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్, ఏఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నాగేందర్ రెడ్డి, బీసీ సంఘం డివిజన్ అధ్యక్షుడు కాసాని శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుడు మీరాజుద్దీన్, పీడీ ప్రకాష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూర్తి, నిర్వాహకులు సతీష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మరికొన్ని ప్రత్యామ్నాయ ఆకర్షణీయమైన హెడ్‌లైన్లు:

క్రీడలతోనే మానసికోల్లాసం, స్నేహబంధాలు: టీపీసీసీ డెలిగేట్ లక్ష్మినారాయణ రెడ్డి

గ్రామీణంలో జాతీయ జోరు.. ఘనంగా 'ఉత్తమ్-పద్మావతి ప్రీమియర్ లీగ్' ప్రారంభం

క్రీడల్లో నిష్పక్షపాతమే కీలకం.. గెలుపోటములను స్వీకరించాలి: లక్ష్మినారాయణ రెడ్డి

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

**నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్10(విజన్ ఆంధ్ర);** ఆదివారం నాగార్జునసాగర్ స్థానిక బుద్ధవనంలో గవర్నమెంట్ బి.ఎడ్ కళాశాల 2011-2012 బ్యాచ్ విద్యార్థులు 15 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన చేసి, వందేమాతరం గేయంతో ప్రారంభించి, సరస్వతి, రాధాకృష్ణ , గౌతమ బుద్ధుడు చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. అమరులైన అధ్యాపకులకు మిత్రులకు 2 నిమిషాలు మౌనం పాటించారు. అప్పటి ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు సరోజినీ, ప్రసాద్ గార్లు పాల్గొని సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది అని, ఉపాధ్యాయుడు మాత్రమే అన్ని రంగాలకు



మార్గదర్శి అని అన్నారు. ఆదర్శవంతమైన సమాజం కోసం మనం కృషి చేయాలి అన్నారు. విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు దుండిగల్ యాదగిరి, రమేష్, నాగరాజు, సురేష్ రెడ్డి, జమాల్, కృష్ణ, దావూద్, అన్వేష్, శ్రీకాంత్, శేఖర్ బాబు, సురేష్, మధుబాబు, మునీర్ పాషా, కుసుమ, సౌజన్య, శ్యామల , విజయ, సునీత, శ్రీజ, రామాంజి, నాగరాజు లక్ష్మణ్ ,వెంకన్న, నాగరాజు,ఆషా జ్యోతి, నాజియా, శ్రీనివాసులు, శ్రావణి, అరుణ,నరేశ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపుకు కృషి చేయాలి

**తిరుమలగిరి అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర)**



జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు దుబ్బాక అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తుంగతుర్తి నియోజకవర్గ మీజ ఎన్నికల కో-ఆర్డినేటర్ హైందవి రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు వంగరి సాయికుమార్ ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ... వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు గెలుపు కొరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం తిరుమలగిరి, తుంగతుర్తిలో ఇంటింటికీ వెళ్లి పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల నాయకులు గంట లక్ష్మణ్, మహిళా నాయకురాలు గంట వనజ, డి శ్రీనివాసు, రమేష్ నాయక్, నాగేష్, సతీష్, ప్రశాంత్, దీపు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వసూళ్లకు పాల్పడుతున్న జర్నలిస్టులు ఆరోపిస్తున్న అనంతగిరి మండల ప్రజలు.

**అనంతగిరి, అక్టోబర్ 11 (విజన్ ఆంధ్ర):**



సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలో కొత్తగూడెం గ్రామంలో ఇసుక రవాణా జరుగుతున్న క్రమంలో విలేకరులగా కొనసాగుతున్న కొంతమంది వ్యక్తులు వారి పైన సెటిల్మెంట్లు కుదరక ఇసుక అక్రమంగా తోలుతున్నారు కదా మాకేమిస్తారు అని బెదిరిస్తూ వారు అడిగిన అమౌంట్ ఇవ్వకపోతే అధికారులకు పట్టిస్తామంటూ లేదా మాకు మామూలు ఇస్తారా అని బెదిరిస్తున్నారని కొన్ని ఆరోపణలు వస్తున్నాయి కానీ నిజాన్ని వెలుగులోకి తీసుకొచ్చి ప్రజలకు న్యాయం చేసే జర్నలిస్టులు ఈ రీతిగా అన్యాయంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని మండలంలో ఉన్న ప్రజలు విలేకరులను చిన్న చూపు చూడటం మొదలైంది ఇది లాగా ఉంటే అధికారులు ఇసుక తోలుతున్న పట్టించుకోవట్లేదని వారి పైన వార్త కథనాలు రాయటం మొదలు పెడుతున్నారని విమర్శలు వేళ్లి వెతుకుతున్నారు ప్రజల సమస్యల పట్ల పోరాడాల్సిన జర్నలిస్టులే ఇలా చేయటం సరికాదని వాపోతున్నారు.

# నడిగూడెంను తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలి

**నడిగూడెం, అక్టోబర్ 11 (విజన్‌ఆంధ్ర):** వర్షాభావం, తీవ్ర సాగునీటి ఎద్దడితో సర్వం కోల్పోయిన నడిగూడెం మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో నెలకొన్న దయనీయ పరిస్థితులపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఆర్-9, ఎల్-34, ఎల్-35, ఎల్-36 లిఫ్టుల పరిధిలోని ఆయకట్టు రైతులకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ నీరు రాకపోవడంతో బోర్లు, బావుల కింద నాట్లు వేసినప్పటికీ.. వానలు లేక, మరోవైపు నాణ్యమైన విద్యుత్ సరఫరా కాకపోవడంతో వేల ఎకరాల్లో పంటలు కళ్ల



ముందే ఎండిపోయి బీడువారాయని వాపోయారు.నాన్ ఆయకట్టు పరిధిలోని గ్రామాల్లో వర్షాలు లేక చెరువులు, కుంటలు పూర్తిగా అడుగంటాయన్నారు. బోరుబావుల కింద సాగు చేసిన రైతులకు సైతం కరెంట్ సరిగ్గా రాక పెట్టుబడులన్నీ బూడిదలో పోసిన పన్నీరయ్యాయని, ఎకరాకు వేల రూపాయలు నష్టపోయి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని పేర్కొన్నారు. ఎల్-నినో ప్రభావంతో పత్తి, కంది, పెసర వంటి మెట్ట పంటలు సైతం చేతికి రాకుండా ఎండిపోవడంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారని తెలిపారు. సాగు పనులు పూర్తిగా నిలిచిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పనులు దొరక్క ఉపాధి కోల్పోయి అల్లాడుతున్నారని చెప్పారు.ప్రభుత్వం మొద్దునిద్ర వీడి తక్షణమే మండలంలో ప్రత్యేక బృందాలతో పంట నష్టాన్ని సర్వే చేయించాలని, నడిగూడెంను కరువు మండలంగా ప్రకటించి బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నాలు, బందులు, రాస్తారోకోలతో పోరాటాన్ని ఉధృతం చేసి ప్రభుత్వం మెడలు వంచుతామని ఆయన హెచ్చరించారు.

# ఇంద్రపాల్ నగరంలో శ్రీ దుర్గ శరన్నవరాత్రుల ఉత్సవాలలో శ్రీబాలా త్రిపుర సుందరి దేవిని దర్శించిన..

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తిలింగయ్య....

**రామన్నపేట, అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర ):** మండలంలోని ఇంద్రపాల్ నగరంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ దుర్గ శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మొదటి రోజు శ్రీ బాలా త్రిపురసుందరి దేవి అవతారంలో ఉన్న దుర్గ మాతను, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తిలింగయ్య దర్శనం చేసుకుని నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రజలు అష్ట ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని



కోరుకున్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్, ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,మాజీ సర్పంచ్ కాటేపల్లి సిద్ధమ్మ యాదయ్య,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పోశబోయిన మల్లేశం,నాయకులు, కన్నెబోయినబాలరాం,పల్లివాడ గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్, పులిపులవీరాస్వామి, రేపాక పారిజాత యాదయ్య,పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు,బి ఆర్ ఎస్ మండల నాయకులు, రాస వెంకటేశం, నక్క వెంకటేష్, గోళ్లపల్లి యాదయ్య,చిన్నపాక సురేష్,నీరుడు నరేష్,రాధారపు శ్రీనివాస్,దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు బోల్ల మత్స్యగిరి, పగుడాల ఉపేందర్,భువనగిరి మధు, వడ్లకొండ చంద్రశేఖర్,జిట్టబోయిన నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా మందిరంలో శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు విజయవంతం చేయండి

**నడిగూడెం అక్టోబర్ 11 (విజన్‌ఆంధ్ర):** స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఈ నెల 13వ తేదీ నుంచి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్న శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలను భక్తులందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని శ్రీ షిరిడి సాయి సేవా సమితి అధ్యక్షులు రేపాల పురుషోత్తం, కార్యదర్శి మొరిశెట్టి వెంకటరమణారావు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ఈ ఆధ్యాత్మిక వేడుకలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాన్ని విడుదల



చేశామన్నారు. 13వ తేదీన గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధనలతో మొదలై ప్రతిష్ఠా దినం వరకు శాస్త్రోక్తంగా హోమాలు, జలాధివాసం, క్షీరాధివాసం, విశేష అభిషేకాలు మరియు పూర్ణాహుతి వంటి వైదిక కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయని తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పవిత్ర మహోత్సవాల్లో భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బాబావారి కృపకు పాత్రులు కావాలని, తీర్థప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# అప్పంసోమరాజుమృతదేహన్ని సందర్శించిన. కాంగ్రెస్ నాయకులు..

**రామన్నపేట,అవార్తక్టోబర్ 11(విజన్ ఆంధ్ర ):** రామన్నపేట పట్టణంలో వార్తవిలేఖరి అప్పం చెన్నకేశవ తండ్రి అప్పం సోమరాజు లు అనారోగ్యంతో మృతి చెందారు. ఈసందఆయసంర్భంగా కాంగ్రెస్ నాయకులు, ఆయన మృతదేహాన్ని పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రాగఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో



పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎండి, జమీరుద్దీన్, పట్టణ ఉప సర్పంచ్ మోటె రమేష్యాం,గ్రెస్ నాయకులు సాల్వేర్ అశోక్, గుత్త నర్సిరెడ్డి, బొడ్డు సురేందర్ రావు,గోదాసు పృథ్వీరాజ్,వనంచంద్ర శేఖర్,జెల్లా వెంకటేశం,ఎండి, అక్రమ్, కోట సుధాకర్, లెంకల ప్రవీణ్, కొమ్ము శేఖర్, మెటేమహేశ్, బంద లింగస్వామి,నకిరెకంటి సుదర్శన్, మినుముల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్మికవిభాగం కన్వీనర్, కూనూరుసూధాకర్ గౌడ్,మండల కో కన్వీనర్ గా కాండూరినరేష్ నియమకం....

**రామన్నపేట, అక్టోబర్ 11(విజన్ఆంధ్ర)**






బిజెపి,కార్మిక రాష్ట్ర కన్వీనర్ అంది శ్రీనివాస్ జీ ఆదేశానుసారం నల్లగొండలో బిజెపి లేబర్ సెల్ (కార్మిక విభాగం) జిల్లా కన్వీనర్ ఐతరాజు సిద్దు కో కన్వీనర్ అనుమోజు రామాచారి, రామన్నపేట పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కూనూరు సుధాకర్ గౌడ్ ను లేబర్ సెల్ (కార్మిక విభాగం) మండల కన్వీనర్ గా, దుబ్బాక గ్రామానికి చెందిన, కాండూరి నరేష్ ను లేబర్ సెల్ (కార్మిక విభాగం) మండల కో కన్వీనర్ గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి మాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్మిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ వారి సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.తమపై నియామకానికి సహకరించిన రాష్ట్ర కన్వీనర్ అంది శ్రీనివాస్ జి, జిల్లా కన్వీనర్ ఐతరాజు సిద్దు, జిల్లా కన్వీనర్ అనుముజు రామాచారి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# దుర్గామాత ప్రతిష్ట లో పాల్గొని పూజలు నిర్వహించిన గ్రామ సర్పంచ్ మందాడి వెంకటరెడ్డి దంపతులు.......



బీబీనగర్ మండల కేంద్రంలోని మాదారం గ్రామంలో నవరాత్రుల సందర్భంగా నూతన శ్రీ దుర్గామాత విగ్రహం ప్రతిష్ఠింపజేశారు వేద పండితులచే అమ్మవారి మాల ధరించే భక్తులకు గ్రామ ప్రజలకు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ సర్పంచ్ మందడి వెంకట్ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు అమ్మవారి ఆశీస్సులను పొందారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అమ్మవారి మాల ధరించిన భక్తులు గ్రామ ప్రజలు మా ఇల్లు తదితరులు పాల్గొన్నారు

# ఎంగిలి పువ్వుల బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్న గుడిపల్లి సర్పంచ్ కొండ్రెడ్డి రాజశేఖర్ రెడ్డి

**పెద్ద ఆడిచర్లపల్లి అక్టోబర్ 11 ( విజన్ ఆంధ్ర ):-** నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం గుడిపల్లి మండల కేంద్రంలో శనివారం రాత్రి గుడిపల్లి గ్రామపంచాయతీ రామాలయం వద్ద ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు అందరూ కలిసి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలో పాల్గొని గ్రామ ప్రజలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపి ప్రజలందరూ కూడా గ్రామంలో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా ఆడుతూ పాడుతూ జీవించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అరపల్లి శ్రీను వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు దుర్గ మాత ఆలయ కమిటీ సభ్యులు రామాలయం కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతంగా బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించినారు

# వైభవంగా కనకదుర్గమ్మ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

## బాల త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు అమ్మవారి దివ్యదర్శనం

**మఠంపల్లి అక్టోబర్ 11 (విజన్ ఆంధ్ర)** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధానార్చకులు సోమయాజుల సూర్యనారాయణ మూర్తి పర్యవేక్షణలో, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణాన్ని మామిడి తోరణాలతో అలంకరించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉదయం శాస్త్రోక్తంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, ఋత్విగ్వరణం, రక్షాబంధనం, కలశస్థాపన తదితర వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పంచామృతాభిషేకాలు, షోడశోపచార పూజలు, నీరాజనాలు, మంత్రపుష్ప సమర్పణలు భక్తిప్రపత్తులతో జరిపించారు. పూజల అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమార్చనలు



నిర్వహించారు.

## బాల త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారి దర్శనం

శరన్నవరాత్రుల తొలిరోజు సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దివ్యరూపాన్ని దర్శించుకునేందుకు మఠంపల్లితో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో ఆధ్యాత్మిక సందడిని సంతరించుకుంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## భక్తులకు అన్నదాన వితరణ



ఉత్సవాల్లో భాగంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖులు గాయం వెంకటరెడ్డి, మన్నెం కరుణాకర్ రెడ్డి, గాయం నిరంజన్ రెడ్డి, మన్నెం సాయి సుమంత్ రెడ్డి ఈ అన్నదాన కార్యక్రమాన్ని భక్తిభావంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాబోయే రోజుల్లోనూ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగనున్న నేపథ్యంలో అమ్మవారి దర్శనం, ప్రత్యేక పూజల్లో పాల్గొనేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అప్పం సోమరాజంకు ఘన నివాళులు...

**రామన్నపేట, అక్టోబ ర్ 11:(విజన్ ఆంధ్ర )** రామన్నపేట సీనియర్ జర్నలిస్టు వార్తా విలేకరి,మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అప్పం చెన్నకేశ్వర్ తండ్రి సోమరాజం శనివారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆదివారం రామన్నపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామన్నపేట లోని వారి స్వగృహంలో సోమరాజం మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కనుతాల శశిధర్ రెడ్డి(సాక్షి), గంగుల నరేందర్ రెడ్డి(ఆంధ్రజ్యోతి), గౌరవ అధ్యక్షులు ఎండి తఖియెద్దిన్(నమస్తే తెలంగాణ), క్లబ్



అధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి(ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శి లవణం ఉపేందర్(ప్రజా జ్యోతి), ఉపాధ్యక్షులు బోయపల్లి యాదయ్య (విజన్ ఆంధ్ర), మద్దెగల్ల నరసింహ (జనం సాక్షి), కోశాధికారి జినుకల శ్రీనివాస్(తెలంగాణ కేసరి), సహాయ కార్యదర్శి ఎండి అర్షద్ బెగ్(మన తెలంగాణ),ఆర్గనైజర్ మాంద్ర సత్యనారాయణ (ప్రజాతంత్ర), ప్రచార కార్యదర్శి బొడ్డు పరశు రాములు(తొవ్వ), కార్యవర్గ సభ్యులు నడిగోటి కృష్ణ(ప్రజాసాక్షి) కైరంకొండ సంతోష్ (మన ప్రగతి)పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకకు తరలిన కాంగ్రెస్ నాయకులు, మహిళలు

**నాంపల్లి,అక్టోబర్,11(విజన్ ఆంధ్ర):**



మునుగోడులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించే భారీ బతుకమ్మ సంబరాలు కార్యక్రమానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కోమటిరెడ్డి లక్ష్మి హాజరుకానున్నట్లు తెలిపారు. బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య,వివిధ గ్రామాల సర్పంచులు, మహిళలు,అభిమానులు చిన్నారులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా తరలి వెళ్లారు

# శ్రీ తుల్జా భవాని కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత ప్రతిష్ట

**బీబీనగర్:11/అక్టోబర్ (విజన్ ఆంధ్ర)**



మండల కేంద్రంలోని రహీమ్ ఖాన్ గూడ గ్రామంలో శ్రీ నవరాత్రుల సందర్భంగా మొదటిసారి శ్రీ తుల్జా భవాని కమిటీ శ్రీ దుర్గామాతను ప్రతిష్ట వేద పండితులతో అమ్మవారి మాల ధరించిన భక్తులు ఘనంగా అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాళ్ల శ్రీనివాస్, మంచాల కుమార్ పెరబోయిన మల్లేష్ ,రావుల రాజు, రావుల బలవంతరావు, మునుకుంట్ల బిక్షపతి, పంజాల వెంకటేష్ రావుల నవీన్ కుమార్ ,మక్తల శ్రీశైలం, మునుకుంట్ల సత్యనారాయణ, రావుల శేఖర్, తాళ్ల రాఘవేందర్, మునుకుంట్ల రమేష్, మారబోయిన బాలరాజు, కడమంచి మల్లేష్, రాపాక మల్లేష్ ,మంచాల అరవింద్ మక్తలఅరుణ్, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# నాంపల్లిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**నాంపల్లి, అక్టోబర్,11(విజన్ ఆంధ్ర):** మండల కేంద్రంలోని ఎస్సి కాలనీ ముత్యాలమ్మ దేవాలయం సమీపంలో అత్యంత ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, రంగురంగుల పూలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, చిన్నారులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గాదెపాక వైష్ణవి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి

## ఓటరు నమోదు ప్రజాస్వామ్యంలో ప్రతి పట్టభద్రుడి బాధ్యత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి సమష్టిగా కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**చిలుకూరు అక్టోబర్ 11 (విజన్ ఆంధ్ర ):**

ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం చిలుకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు కేవలం ఒక ప్రక్రియ మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంలో తమ హక్కులను వినియోగించుకునేందుకు పట్టభద్రులకు లభించిన ముఖ్యమైన అవకాశమని పేర్కొన్నారు.విద్యావంతులైన యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రైవేటు రంగంలో పనిచేస్తున్నవారు, వివిధ



వృత్తుల్లో కొనసాగుతున్న పట్టభద్రులు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని బొల్లం మల్లయ్య యాదవ్ సూచించారు. ఉపాధి అవకాశాలు, నిరుద్యోగ సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, విద్యారంగ సమస్యలు, ఉద్యోగుల హక్కులు వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచేందుకు ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని అన్నారు.ఓటరు నమోదు కోసం చివరి వరకు వేచి చూడకుండా ఇప్పటి నుంచే గ్రామాలు, వార్డుల వారీగా అర్హులైన పట్టభద్రులను గుర్తించాలని నాయకులకు సూచించారు. ఇప్పటికే నమోదైనవారితో పాటు ఇంకా నమోదు కానివారిని గుర్తించి, అర్హులైన వారు ఎవరూ మిగిలిపోకుండా అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి నాయకుడు తన పరిధిలోని పట్టభద్రులను కలిసి నమోదు ప్రక్రియపై వివరించాలని తెలిపారు.రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఖమ్మం--వరంగల్--నల్గొండ ఉమ్మడి జిల్లాల పరిధిలో కోదాడ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ సాధించే దిశగా పనిచేయాలని కోరారు. ఈ లక్ష్య సాధనలో ఓటరు నమోదు కార్యక్రమం కీలకమని పేర్కొంటూ, ప్రతి గ్రామంలో పట్టభద్రులతో సమావేశాలు నిర్వహించి, నమోదు ప్రాధాన్యతపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అక్కినపల్లి జానకిరామాచారి, మాజీ జడ్పీటీసీ బట్టు శివాజీ నాయక్, మాజీ ఎంపిపి కోండా అన్నవ్రార్ణ,, వాదవగాడెం సర్పంచ్.విరబాబు,గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లంకొండ నాగయ్య,తాళ్లూరి శ్రీను, పల్లా రంగయ్య,సతీష్,వాస్, బాలాజీ,మాజీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ పాషా,మాదవగూడెం సర్పంచ్.విరబాబు,పులగం రవీందర్,వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు బెల్లంకొండ సైదులు,గన్నా కోటేష్ వర్మ,తిపిరిశెట్టి.కిరణ్,అంబాల వెంకటి,తాళుౄరి ప్రసాద్ దేశ బోయిన.ముత్తయ్య,గంద్రా యాదగిరి,కడారి.లింగయ్య,లింగరాజు, బాషబోయిన నర్సయ్య, ముక్క పిచ్చయ్య, రాములు, మేకపోతుల శ్రీను, గుండు శ్రీను, యాలాద్రి, పిల్లుట్ల సైదులు,రాయబారపు శ్రిహారి, వేముల పుల్లారావు, వేముల రామారావు తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

## మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్..

**నూతనకల్, అక్టోబర్ 11 (విజన్ ఆంధ్ర)**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేడు నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని తాళ్లసింగారం, మిర్యాల, దిర్శనపల్లి రైతు వేదికలలో ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖతోపాటు ఇతర శాఖలను సమన్వయం చేస్తూ రైతులకు సంబంధించిన వివిధ అంశాలపై



ప్రత్యేక సమావేశం నిర్వహించబడుతుందని కావున మండలంలోని మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు,సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, జిపిఓ లు, ఏ ఈ ఓ లు, రైతు సోదరులు హాజరుకావాలని తెలిపారు.సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, రైతు సోదరులు అందరూ ఈ కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ తమకు కేటాయించిన రైతు వేదికలలో నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అధికారులు ప్రజాప్రతినిధులకు,రైతులకు ముందస్తు సమాచారం అందించి అందరూ కార్యక్రమంలో పాల్గొనే విధంగా జాగ్రత్తలు వహించాలని సూచించారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కాళీమాత దేవాలయంలో ఘనంగా భవానీమాత మాలధారణ

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 (విజన్ ఆంధ్ర):**

నార్కట్‌పల్లి పట్టణంలోని స్ఫూర్తి కాలేజీ సమీపంలో గురిజ అశోక్ స్వామి నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కాళీమాత దేవాలయంలో ఆదివారం భవానీమాత మాలధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు గురిజ అశోక్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ డా. ఉత్తరపల్లి నరసింహచార్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిపారు.ఈ సందర్భంగా దుర్గాదేవి ఉత్సవ విగ్రహానికి



పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, నూతన పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేసి,అనంతరం ప్రధాన అర్చకులు, గురుస్వామి బ్రహ్మశ్రీ డా. ఉత్తరపల్లి నరసింహచార్యులు సుమారు 500 మంది స్వాములకు భవానీమాత మాలధారణ చేయించారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి నడింపల్లి శ్రవణ్, గురిజ రామచంద్రుడు, క్రాంతి, సహాయ అర్చకులు అందోజు అమరేందర్, చోల్లేటి పవన్ కుమార్, మూసోజు నవీన్ శర్మ, సైదులు, ఉపేందర్ చారి, చార్మి మహేష్ తదితరులు పాల్గొన్నారు. చుట్టుపక్కల మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భవానీమాత స్వాములు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# కొండమడుగు గ్రామంలో హనుమాన్ టెంపుల్ పునర్నిర్మానం....

## దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్

**11/అక్టోబర్ (విజన్ ఆంధ్ర)**



కొండమడుగు గ్రామం చేరుకండి లో ఉన్న హనుమాన్ టెంపుల్ పునర్నిర్మానంలో భాగంగా అభిషేకాలు హోమం కార్యక్రమాలు దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్ సర్పంచ్ కడెం పాండురంగం,ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్,పి ఎస్ సి వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు భాష బోయిన పెంటయ్య, బండమీది జంగయ్య గౌడ్, కృష్ణమూర్తి గుప్తా,రంగ సుదర్శన్ గౌడ్, జల్లి అంజయ్య, రంగ గోపాల్ గౌడ్,బొబ్బిలి అంజయ్య, పెంటబోయిన ఎట్టయ్య, దొడ్డి శ్రీశైలం,కడెం అశోక్,భాష బోయిన రాము, బండమీ శ్రీరాం గౌడ్,ఊటీ కొండ రాజు, గాండ్ల రవి, దేవస్థానం ప్రధాన కార్యదర్శి ఆడెపు ఆంజనేయులు, కడెం శ్రీకాంత్, ఉల్సి జగదీష తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురంలోబాలా త్రిపుర సుందరిదేవికి మండలంప్రత్యేక పూజలునిర్వించిన....

## ఆలయ కమిటీ చైర్మన్ ఏళ్ళనాగమణీబుచ్చిరెడ్డి....

**రామన్నపేట, అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర )**

మండలంలోనిసిరిపురం గ్రామంలో శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో దసరా దేవి శరన్నవరాత్రోత్సవం మొదటిరోజు భాగంగా బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారం చేశారు ఉదయం 7 గంటలకు గణపతి పూజ నవగ్రహ పూజ స్వామి వారి అభిషేకం హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి దంపతులు నిర్వహించారు.



అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు వినియోగం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రాపోలు రమేష్, సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు రాపోలు షణ్ముఖం, ప్రధానఅర్చకులు జెల్లా అంజయ్య అర్చకులు గోపాలచార్యులు, అప్పం రాములు శాస్త్రి, చెన్నోజు సత్యనారాయణ, సింగం వినయ్ కుమార్, జెల్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి....

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పున్న రామలింగం..

రామన్నపేట:అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర )

అంకిత భావంతో దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నానని,పార్టీ కష్టకాలంలోనూ కాంగ్రెస్‌తోనే ఉంటూ,పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేసిన తనకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని, మండలంలోని సిరిపురం గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పున్న రామలింగం కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఆదివారంఆయన విలేకరులతోమాట్లాడుతూ, ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే



తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశంలను కలిసి కోరానని, పున్న రామలింగం తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఆశయాల కోసం కృషి చేస్తున్నానని,ఆయన తెలిపారు. సిరిపురం గ్రామ సర్పంచ్ గా,చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా, బ్యాంక్ డైరెక్టర్ గా,ఆల్ ఇండియా అండ్ లూమ్ బోర్డ్ సభ్యుడిగా, చేనేత ఉద్యమ నాయకుడిగా భారత దేశ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా తెలంగాణ పద్మశాలి సంఘం నాయకుడిగా వివిధ హోదాలలో పనిచేశానని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తూ బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ వర్గాల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో విశేషంగా కృషి చేస్తున్నాని,తనకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని, ఆయన కోరారు. పార్టీలోనూ,చేనేత రంగంలోనూ వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఉందని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్లలో పద్మశాలీల నుంచి ఒకరిని శాసనమండలికి పంపిస్తామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు.

# చేనేత కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

## చేనేత కార్మిక సంఘం అధ్యక్షులుగా:సంగిశెట్టి ధనజయ్య

## ప్రధాన కార్యదర్శిగా: విడం సాయి కిషోర్ నేత

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 11 విజన్ ఆంధ్ర:



యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా చేనేత కార్మిక సంఘం ఎన్నిక,అధ్యక్షులుగా సంగిశెట్టి ధనజయ్య, ఉపాధ్యక్షులు గర్దాస్ రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి విడం సాయికిషోర్ నేత, కోశాధికారి చిలుకూరి శ్రీనివాస్, సభ్యులు గంజి అంజయ్య, విడం వెంకటేశం, సింగం కృష్ణ, సంగిశెట్టి నరేష్, గంజి రాజేష్, ఎన్నికయ్యారు.

# కురుమ సంఘం యువ చైతన్య సమితి మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

మునుగోడు,అక్టోబర్ 11(విజన్ఆంధ్ర)

మునుగోడు మండల కేంద్రంలోని కురుమ యువ చైతన్య సమితి (కేవైసీఎస్) నూతన కమిటీని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,జిల్లా కేవైసీఎస్ అధ్యక్షుడు బండారు శంకర్ కురుమ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర కేవైసీఎస్ అధ్యక్షుడు కుండే వెంకటేష్ కురుమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. కురుమ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు,

మండల గౌరవ అధ్యక్షుడిగా మందుల అయ్యన్న కురుమ, అధ్యక్షుడిగా బోడిశ మల్లేష్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండారు మహేష్ కురుమ,ప్రధాన కార్యదర్శిగా బీజిని పరమేష్ కురుమ ఎన్నికయ్యారు.



ఉపాధ్యక్షులుగా బాలం క్రిష్ణ,అన్నం శ్రీకాంత్, బైరిగూడ మల్లేష్, కోశాధికారిగా కనకాల లింగస్వామి, కార్యదర్శిగా దెందే వెంకటేష్,ప్రచార కార్యదర్శులుగా అందేర్కా లింగస్వామి, బాలం శివకుమార్ బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోటె రవి, ఉపాధ్యక్షులు మందుల సత్యం కురుమ ,కోశాధికారి రావుల ఐలయ్య కురుమ,కార్యదర్శి మందుల సైదులు, ప్రచార కార్యదర్శి బండారు శ్రీశైలం,నల్గొండ



జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నం శ్రీకాంత్, ఉపాధ్యక్షులు దెందే మల్లేష్ కురుమ, బండారు శ్రీనివాస్ కురుమ,మందుల అశోక్ తదితరులు పాల్గొన్నారు, పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# రజిత కవచాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన వనదుర్గ అమ్మవారు

## తొలిరోజు 60 లీటర్ల పాలతో అమ్మవారికి అభిషేకం

మేళ్లచెరువు/ అక్టోబర్ 11 (విజన్ ఆంధ్ర)



మేళ్లచెరువువనదుర్గ అమ్మవారి దేవస్థానంలో 28వ దసరా ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, దీక్షాధారణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం వనదుర్గ అమ్మవారికి 60 లీటర్ల పాలతో విశేష అభిషేకం నిర్వహించారు. రజిత కవచాలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. తదుపరి శక్తి పంచాయతన పూర్వకంగా చండీ, రాజశ్యామల, వనదుర్గ, ప్రత్యంగిర, శూలిని దుర్గ ప్రధాన దేవతా కలశస్థాపన, శ్రీచక్రార్చన, మంత్రపుష్పం, నీరాజనం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. వేదమూర్తులు బ్రహ్మశ్రీ కొంకపాక రాధాకృష్ణమూర్తి, సీతాకుమారి, భానుకిరణ్ శర్మ, వీణ, సాయి శ్రీనివాస, వెంకటరామశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## --- తొలి రోజు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం

అడ్డగూడూరు, అక్టోబరు 11 (విజన్ ఆంధ్ర):

దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అడ్డగూడూరు పట్టణ కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద భక్తులు దుర్గా దేవిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తొలి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు.

ఈ సందర్భంగా వేద పండితులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు కొనసాగాయి. భక్తులు దుర్గామాత ప్రత్యేక మాలలు ధరించి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల



ప్రారంభంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. దుర్గా దేవి తొమ్మిది రోజులపాటు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తుంది. కార్యక్రమంలో భక్తులు వెంకటేశం, సుధాకర్, శ్రీను, హరీష్, మహేష్ వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల త్రాగు, సాగునీటీ అవసరాలు తీర్చే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

**డిండి సాగునీటి ఎత్తిపోతల పథకం పై తెలంగాణ రిటైర్ట్ ఇంజనీర్ల ప్రతినిదులతో సమీక్ష సమావేశంలో**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**మునుగోడు అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర)** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా డిండి ఎత్తిపోతల పథకానికి, దీనికి కొనసాగింపుగా ఉన్న మునుగోడు నియోజకవర్గంలోని లక్ష్మణాపురం,శివన్న గూడెం రిజర్వాయర్ల కు నీటిని ఎక్కడి నుండి తరలించాలనే విషయం పై గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేయడంతో ప్రజా ప్రబుత్వం అదికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే చొరవతో ప్రజా ప్రభుత్వం ఏదుల రిజర్వాయర్ నుండి నీటి తరలించాలని నిర్ణయించింది,వాటికి సంబందించిన పనులకు గాను 1800 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది,ఏదుల రిజర్వాయర్ నుండి నీటిని తరలించే పనులు, లక్ష్మణా పురం, శివన్నగూడెం ప్రాజెక్టుల కింద ఉన్న హెడ్ వర్క్స్ పనులకు సంబందించి హైదరాబాద్ లోని తన నివాసంలో తెలంగాణా రిటైర్డ్ ఇంజనీర్ల ప్రతినిదుల బ్రుందంతో సమీక్షా సమావేశం నిర్వహించారు,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఏదుల రిజర్వాయర్ నుండి నీటిని తరలించాలని క్యాబినేట్ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా భూ సేకరణ, హెడ్ వర్క్స్ పనులతో పాటు సంబందిత అన్ని పనులు పూర్తయ్యే విదంగా ప్రభుత్వంతో మాట్లాడుతానని రిటైర్ట్ ఇంజీనర్ల ఫోరం ప్రతినిదులకు తెలిపారు,ఏదుల రిజర్వాయర్ నుండి నీటి తరలింపు పై కొంత చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రపంచంలోనే అత్యదిక ఫ్లోరైడ్ రక్కసితో ఇబ్బందిపడుతున్న మునుగోడు నియోజకవర్గ ప్రజల త్రాగు, సాగునీటీ అవసరాలు తీర్చే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు,ఈ కార్యక్రమంలో. తెలంగాణ విశ్రాంత ఇంజనీర్ల సంఘం అద్యక్షుడు మేరెడ్డి శ్యాంప్రసాద్ రెడ్డి, ప్రదాన కార్యదర్శి తన్నీరు వెంకటేశం, సలహాదారులు వి.వెంకటరామారావు, ఎం.సత్తిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, జగదీశ్వర్ లు తదితరులు, పాల్గొన్నారు.

# అయ్యప్ప సన్నిధిలో కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ.

**అనంతగిరి: అక్టోబర్ 11 (విజన్ ఆంధ్ర):**



తెలంగాణ శబరిమలగా ప్రసిద్ధి చెందిన అనంతగిరి అయ్యప్ప స్వామి సన్నిధిలో నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సుమారు 200 మంది అయ్యప్ప స్వాములు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఐదవ రోజు అన్నప్రసాద వితరణకు మహారాజపోషకులు బుర్రా పుల్లారెడ్డిసుధారాణి దంపతులు, పసుమర్తి హరిప్రకాష్ ప్రత్యుష దంపతులు దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసుతో పాటు పందిరి వీరయ్య, ఓరుగంటి రమేష్, పోలిశెట్టి నరసింహారావు, అయితనబోయిన వెంకటేశ్వర్లు, అనంతుల ఉపేందర్, అయినాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి సాయిసన్నిధిలో నిర్మల్ అదనపు కలెక్టర్ ప్రత్యేక పూజలు

**ఆలయ కమిటీ చైర్మన్ మంచుకంటి ధనంజయ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

**సాయిబాబాను దర్శించుకున్న బి. వెంకటేశ్వర్లు.. భక్తిశ్రద్ధలతో పూజలు, హారతి**





**చింతపల్లి, అక్టోబర్ 11 (విజన్ ఆంధ్ర):** చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా సన్నిధిని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ చైర్మన్ మంచుకంటి ధనంజయ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు భగవంతరావుతో కలిసి అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను సమర్పించారు. జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని సాయిబాబాను ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

**ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించిన కమిటీ**

దర్శనం అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మంచుకంటి ధనంజయ, కమిటీ ప్రతినిధులు అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించి, సాయిబాబా జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాశస్త్యం, భక్తుల కోసం నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమాలు, ఆలయ నిర్వహణకు సంబంధించిన వివరాలను ఆయనకు వివరించారు. భక్తులకు ఆధ్యాత్మిక సేవలందించడంతో పాటు అన్నదాన కార్యక్రమాల ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, వివిధ శాఖల అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా ఫౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 11విజన్ ఆంధ్ర:**



నారాయణపురం మండలంలో నిర్వహించనున్న ఆసరా ఫౌండేషన్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ 2026 పోస్టర్‌ను ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్లా శివశంకర్ ఆవిష్కరించారు.యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లోని క్రికెట్ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడం, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ.40,000, రెండో బహుమతిగా రూ.20,000 అందజేయనున్నారు. ఎంట్రీ ఫీజును రూ.1,500గా నిర్ణయించారు. డ్రా కార్యక్రమం 2026 అక్టోబర్ 13వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్నారు. ఎంట్రీ ఫీజు చెల్లించిన జట్లను మాత్రమే డ్రాలో చేర్చనున్నారు. టోర్నమెంట్ 2026 అక్టోబర్ 14వ తేదీన ప్రారంభం, క్రీడాస్థలం శ్రీకంఠ మహేశ్వర స్వామి దేవాలయం వెనకాల ఉన్న గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. క్రికెట్ జట్లు, క్రీడాభిమానులు ఈ టోర్నమెంట్‌లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# మహాలక్ష్మమ్మతల్లిని దర్శించుకున్న జాలే నరసింహారెడ్డి



**దేవరకొండ, అక్టోబర్ 11 (విజన్ ఆంధ్ర):** దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం సేవాలాల్ తండాలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో మహాలక్ష్మమ్మతల్లిని ఆదివారం చీత్రియాల పిఏసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ. 65 వేలు ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మమ్మతల్లి ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలందరూ సుఖాసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నరసింహారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చందు నాయక్, మాజీ సర్పంచ్ అంజయ్య, బావోజి సూర్య, ఇప్ప తిరుపతి రెడ్డి, వెంకులు, శ్రీను, ఆంజనేయులు, జబ్బర్, స్వామి, మంగు తదితరులు పాల్గొన్నారు.